రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
సంపుటి : 02 సంచిక : 265 బుధవారం 08-10-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## కొమురం భీమ్ చరిత్రను మూడు జిల్లాల కే
# పరిమితం చెయ్యడాన్ని కండిస్తున్నాం.



5లో

- మేడారం జాతర కు ముస్తాబు అవుతున్న 150 ఇలవేల్పులు, మరియు కొండరెడ్లు, చెంచులు, నాయకపాడ్స్ జాతరల కోసం 15 కోట్ల నిధులు కేటాయించాలి..
- ప్రొఫసర్ సీతారాం రాసిన పుస్తకం ఆధారంగా లంబాడీలు ఎస్టీలా!కాదా? అనేది భవిష్యత్తులో సుప్రీం కోర్టు తెలుస్తుంది.
- 9 తెగల ఆదివాసి జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ

మేడారానికి ముస్తాబు అవుతున్న 150 ఇలవేల్పులు, కొండరెడ్లు, నాయిక పాడ్స్ సెంచులు, జాతరల ను కూడా రాష్ట్ర పండుగ లుగా గుర్తించి 15 కోట్ల నిధులు కేటాయించాలని, ఆదివాసి 9 తెగల జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ అన్నారు ఆదిలాబాద్ జోడే గాడ్ లివద్ద కొమరం భీం వర్ధంతి సందర్బంగా విగ్రహానికి పూల వేసి నివాళ్లు అర్పించారు, ఈ సందర్బంగా మరియు మీడియా పాయింట్ వద్ద ఆదివాసీ 9 తెగల జాక్ చైర్మెన్ చుంచురా మకృష్ణ మాట్లాడుతూ... నీళ్లు నిధులు,స్వయం పాలన కోసం, ప్రాణాలు అర్పించిన వీరచరిత్ర పురుషుడు కొమురం భీం ను కేవలం మూడు, ఉమ్మడి ఆదిలాబాద్, అసిఫాబాద్,కొమురంభీం మంచిరియాల జిల్లాలకే కుమరం భీం ను పరిమితం చేయడాన్ని 9తెగల జాక్ గా కండిస్తున్నాం అన్నారు



# గ్రూప్-1 నియామకాలు.. సుప్రీంకోర్టులో ఊరట

- గ్రూప్-1 నియామకాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ
- హైకోర్టు బెంచ్ మధ్యంతర తీర్పు ఇచ్చినందుకు జోక్యం చేసుకోలేమని వెల్లడి
- డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని వెల్లడి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి భారత అత్యున్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. గ్రూప్-1 నియామకాలపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ నియామకాలపై హైకోర్టు బెంచ్ మధ్యంతర తీర్పు వెలువరించినందున ఈ దశలో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని తేల్చి చెప్పింది.గ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించడంపై స్టే విధించాలని వాకు కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం స్టే ఇచ్చేందుకు నిరాకరించింది.





# సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ లోగో ఆవిష్కరణ..

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ధర్మేంద్ర ప్రధాన్ సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగోను ఆయన ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ "జ్ఞానం పరమం ధ్యాయం" అనే నినాదంతో, ఇది అనువర్తిత, పరిశోధన, ఆవిష్కరణ-ఆధారిత విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.సాంస్కృతిక వారసత్వం, సంచార జాతుల ప్రజలు ఉండే ప్రాంతంలో సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పడుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిలుస్తుందని.. ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.. మంగళవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ధర్మేంద్ర ప్రధాన్ సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగోను ఆయన ఆవిష్కరించారు..

ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ "జ్ఞానం పరమం ధ్యాయం" అనే నినాదంతో, ఇది అనువర్తిత, పరిశోధన, ఆవిష్కరణ-ఆధారిత విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు వెలుగులోకి తేవచ్చని ధర్మేంద్ర ప్రదాన్ చెప్పుకొచ్చారు. తెలుగు, హిందీ, మరాఠీతో సహా లోకల్ ట్రైబల్ భాషలను మెరుగు పరచవచ్చని వెల్లడించారు.



# శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్

శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్. కేరళ పతనంతిట్ట జిల్లాలోని శబరిమల అయ్యప్ప ఆలయాన్ని తులం మాస పూజల కోసం అక్టోబర్ 17-22 వరకు తెరవనున్నారు. అక్టోబరు 17న సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరవనున్నట్లు ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) ప్రకటించింది. ఉదయాస్తమాన పూజ, పడిపూజ, కలశాభిషేకం, పుష్పాభిషేకం వంటి ఐదు రోజుల ప్రత్యేక ఆచారాల తర్వాత అక్టోబర్ 22న రాత్రి 10 గంటలకు మూసివేస్తామని తెలిపింది. ఈ మేరకు ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు ప్రకటన విడుదల చేసింది.మరోవైపు, శబరిమల గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలకు బంగారు పూతపూసిన రాగి తాపడాలను ఆలయం తెరిచిన వెంటనే అంటే అక్టోబర్ 17న ఏర్పాటు చేస్తామని ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు స్పష్టం చేసింది. కేరళ హైకోర్టు, ఆలయ ప్రధాన పూజారి నుంచి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువు తగ్గడంపై జరుగుతున్న వివాదంపై కేరళ దేవస్వమ్ మంత్రి కె. రాధాకృష్ణన్ స్పందించారు. శబరిమల వద్ద అన్ని కార్యకలాపాలు పూర్తి పారదర్శకతతో జరుగుతున్నాయని చెప్పారు. ఈ అంశంపై హైకోర్టు పూర్తి విచారణకు ఆదేశించిందని, నివేదికను అందిన తర్వాత నిందితులపై తదుపరి చర్యలు తీసుకుంటామని

# భారత్ కు విద్యుత్ విక్రయిస్తూ భారీగా ఆదాయం



భారీ వరదలు, కొండచరియలు విరిగిపడటంతో పలు జలవిద్యుత్ ప్రాజెక్టులు దెబ్బతిన్నప్పటికీ, పొరుగు దేశాలకు విద్యుత్ ఎగుమతుల విషయంలో హిమాలయ దేశం నేపాల్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) జూలై మధ్యలో ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు భారత్, బంగ్లాదేశ్‌లకు కరెంట్ విక్రయించి ఏకంగా 15 బిలియన్ల నేపాలీ రూపాయలు (భారత కరెన్సీలో సుమారు రూ.937 కోట్లు) ఆర్జించింది.నేపాల్ ఇంధన శాఖ మంత్రి కుల్ మాన్ ఘిసింగ్ కార్యాలయం ఈ వివరాలను అధికారికంగా వెల్లడించింది. ఇటీవల వరదల వల్ల దెబ్బతిన్న జలవిద్యుత్ ప్రాజెక్టుల పరిస్థితిని సమీక్షించేందుకు లోడ్

మిగతా 2లో



# ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట : రాజ్‌నాథ్ సింగ్

# సహచర మంత్రిపై వ్యాఖ్యలు.. పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు



తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు దాఖలైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అందుకు ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. సహచర మంత్రి అన్న విజ్ఞత లేకుండా, ప్రజల్లో ఉన్నామనే ఆలోచన లేకుండా మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్‌ను దూషించడం సరికాదని, దీనిని తాము ఖండిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దిన పత్రిక తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!



# ఆ 'పండిత్ రసగుల్లా' తింటే- ఎన్నికల్లో అభ్యర్థుల విజయం పక్కా!

: బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ గయాలోని పండిత్‌జీ మిఠాయి దుకాణం మరోసారి వార్తల్లోకెక్కింది. ఇక్కడ అర కిలో నుంచి 2 కేజీల వరకు రసగుల్లాలు తయారు చేస్తారు. ఇతర దుకాణాల్లోనూ తయారు చేసినప్పటికీ వీటికి ప్రత్యేకత ఉందని స్థానికులు చెబుతారు. గతంలో ఈ రసగుల్లాలను మాజీ ముఖ్యమంత్రులు, కేంద్ర నాయకులు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వంటి ప్రముఖ రాజకీయ వ్యక్తులు రుచి చూడడం గమనార్హం. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నిలకు నగారా మోగిన నేపథ్యంలో ఈ దుకాణం వైపు రాజకీయ నాయకులను ఆకర్షిస్తోంది.

బిహార్‌లో ఇప్పుడు అన్ని రాజకీయ పార్టీలు విజయం సాధించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ రాజకీయ సందడి మధ్య, గయాలోని పండిత్‌జీ మిఠాయి షాప్‌లో తయారుచేసే రసగుల్లా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ రసగుల్లా రుచితో పాటు ఎన్నికల్లో విజయం అందిస్తుందనే నమ్మకమే ఇందుకు కారణం. టేకరీ అసెంబ్లీ ప్రాంతంలోని పంచన్‌పూర్ మార్కెట్‌లో ఉన్న ఈ షాప్, 'గల్ఫార్ రసగుల్లాల'కు ప్రసిద్ధి చెందింది. ఈ రసగుల్లాలు అర కిలోగ్రాము నుండి రెండు కిలోగ్రాముల వరకు బరువు ఉంటాయి. ఒక రసగుల్లా ధర రూ.300 నుంచి రూ.600 వరకు ఉండగా, చిన్న వేరియంట్లు రూ.10%-%రూ.15కి లభిస్తాయి.గయా జిల్లాలో టికారి అసెంబ్లీ సెగ్మెంట్ ఉంది. ఈ నియోజకవర్గం పరిధిలోని పంచన్‌పుర్ మార్కెట్ లో ఉన్న పండిట్ జీ మిఠాయి దుకాన్ అనే స్వీట్ షాప్ ఎన్నికల సమయంలో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంది. పండిట్‌జీ రసగుల్లా దుకాణాన్ని 1969లో నలుగురు సోదరులు ప్రారంభించారు. చిన్న గుడిసెలో ప్రారంభమైన ఈ షాప్, ఇప్పుడు బాగా అభివృద్ధి చెందింది. ఇక్కడ 50 గ్రాముల రసగుల్లా నుంచి రెండున్నర కేజీల రసగుల్లా లభిస్తుంది. అయితే 2 కేజీల కంటే ఎక్కువ బరువున్న రసగుల్లాలను ఎన్నికల సమయంలో, వివాహ వేడుకలకు ఆర్డర్ చేస్తారు. పండగ సందర్భాలలో ప్రజలు వాటిని కొనుగోలు చేస్తుంటారు. అలాగే పండిట్ జీ దుకాణంలో దొరికే రసగుల్లా ప్రముఖ రాజకీయ నాయకులకు సుపరిచితమే. ఎన్నికల ప్రచార సమయంలో, విజయం తర్వాత స్థానిక నాయకులు తరచుగా రసగుల్లాలను తమ పార్టీ అగ్ర నాయకత్వానికి బహుమతులుగా పంపుతారు.జననాయక్ కర్పూరి ఠాకూర్, దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, సీఎంలు జగన్నాథ్ మిశ్రా, సీఎం నీతీశ్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి, జితన్ రామ్ మాంఝీ సహా అనేక మంది ఈ ఎన్నికల రసగుల్లా లేదా గల్ఫర్



రసగుల్లాను రుచి చూశారు. ఈ రసగుల్లాను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు శుభసూచికంగా భావిస్తారు. అందుకే చాలా మంది ముఖ్యమంత్రులు, మంత్రులు ఎన్నికల ప్రచార సమయంలో పండిట్ జీ రసగుల్లాలను రుచి చూస్తారు. ముఖ్యంగా టెకారి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించినప్పుడు వారు పండిట్ జీ రసగుల్లాలను శుభసూచకంగా తినడం ఎప్పటికీ మర్చిపోరు.%తొలి ఎన్నికలో కాంగ్రెస్ జయకేతనం- ఇప్పుడు హెచ్ఏఎం పార్టీటికారి జనరల్ రిజర్వ్‌డ్ సీటు. ఇక్కడ షెడ్యూల్డ్ కులాల జనాభా దాదాపు 23.88 శాతం. 6 శాతం ముస్లిం ఓటర్లు ఉన్నారు. 1957లో ఇక్కడ తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన రామేశ్వర్ మాంఝీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2020లో హిందుస్థానీ అవామీ మోర్చా (హెచ్ఏఎం) పార్టీకి చెందిన అనిల్ కుమార్ విజయకేతనం ఎగురవేశారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో అనిల్ కుమార్‌కు 70,359 ఓట్లు రాగా, ఆయన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నేత సుమంత్ కుమార్ కు 67,729 ఓట్లు వచ్చాయి. దీంతో 2,630 ఓట్ల తేడాతో అనిల్ కుమార్ గట్టెక్కారు. టికారి ఒక అద్భుతమైన పర్యటక ప్రాంతం, అందుకే దీన్ని జిల్లాగా చేయాలని డిమాండ్లు ఉన్నాయి.కాగా, యావత్ దేశం ఆసక్తిగా ఎదురు చూసిన బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతల్లో బీహార్‌లో పోలింగ్, నవంబరు 14వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ క్రమంలో అన్ని పార్టీలు ఇప్పటికే బలమైన అభ్యర్థుల వేటలో పడ్డాయి. అలాగే ఎన్‌డీఏ, మహాగట్ బంధన్ కూటములు సీట్ల సర్దుబాటును మరింత వేగవంతం చేశాయి. త్వరలో సీట్ల సర్దుబాటును పూర్తి చేసి అభ్యర్థులను ప్రకటించనున్నాయి.

# శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్

అన్నారు.శబరిమల అయ్యప్పను దర్శించుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా వర్చువల్ క్యూ విధానంలో దర్శన టికెట్లు పొందొచ్చు. తులం మాస దర్శనం కోసం బుకింగ్‌లు సోమవారం సాయంత్రం 5 గంటలకు అధికారిక వెబ్ సైట్ sabarimala online.org ద్వారా ప్రారంభమయ్యాయి. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలకు ఆన్‌లైన్ బుకింగ్ నుంచి మినహాయింపును ఇచ్చారు. ప్రస్తుతం వర్చువల్ క్యూ వ్యవస్థను నిర్వహిస్తున్న కేరళ పోలీసులు భక్తుల భద్రత గురించి చర్యలు తీసుకుంటున్నారు. సజావుగా తీర్థయాత్ర అనుభవాన్ని పొందడానికి భక్తుల సహకారం కూడా తమకు అవసరమని తేల్చిచెప్పారు. రోజువారీ యాత్రికుల సంఖ్యను పరిమితం చేసే వర్చువల్ క్యూ వ్యవస్థను, అంచనా వేసిన రద్దీని నిర్వహించడానికి అమలు చేస్తున్నారు.కేరళలోని శబరిమల ఆలయంలోని స్వర్ణతాపడం వివాదం విషయంలో కేరళ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివాదాన్ని పరిశీలించడానికి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దర్యాప్తు నివేదికను ఒక నెలలోపు సమర్పించాలని, దానిని బహిర్గతం చేయకూడదని నొక్కి చెప్పింది. ఐదుగురు సభ్యులతో కూడిన ఈ సిట్‌కు ఏడీజీపీ హెచ్ వెంకటేశ్ నేతృత్వం వహిస్తారు. స్వర్ణతాపడంపై ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు విజిలెన్స్ టీమ్ జరిపిన ప్రాథమిక విచారణ నివేదికను పరిశీలించిన అంతరం కేరళ హైకోర్టు కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ప్రముఖ శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువు తగ్గడంపై కోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటన భారత శిక్షాస్మృతి (ఐపీసీ) ప్రకారం తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని పేర్కొంది.మరోవైపు, శబరిమల ఆలయంలోని గర్భగుడిలో ఉపయోగించిన స్వర్ణ తాపడాలు అదృశ్యమయ్యాయనే ఆరోపణలపై కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కేరళ అసెంబ్లీలో నిరసన చేపట్టింది. ఆలయంలో జరిగిన తీవ్రమైన ప్రజా విశ్వాస ఉల్లంఘనపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అలాగే బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ స్పీకర్ వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో సభలో కాసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. స్పీకర్ ఏఎన్ షంషేర్ ప్రశ్నోత్తరాలను నిలిపివేసి, సభను కాసేపు తాత్కాలికంగా వాయిదా వేశారు.2019లో చెన్నై వర్క్ షాపుకు గోల్డ్ ప్లేటింగ్ కోసం అయ్యప్ప ఆలయంలోని స్వర్ణ తాపడాలను పంపారు. అయితే వీటి నిర్వహణలో అవకతవకలు జరిగాయని ఇటీవల టీడీబీ విజిలెన్స్ నివేదికలో వెల్లడైంది. బంగారం బరువులో వ్యత్యాసాలు కనిపించాయి. ఇక 2019లో ఆలయానికి తాను విరాళంగా ఇచ్చిన రెండు బంగారు తాపడాలు కనిపించడం లేదని ఉన్నికృష్ణన్ పొట్టి ఆరోపించిన తర్వాత వివాదం మరింత తీవ్ర రూపం దాల్చింది. ఈ క్రమంలో కేరళ హైకోర్టు ఈ అంశంపై సిట్ విచారణకు ఆదేశించింది.

# భారత్ కు విద్యుత్ విక్రయిస్తూ భారీగా ఆదాయం

డిస్పాచ్ సెంటర్‌ను సందర్శించిన అనంతరం ఈ ప్రకటన విడుదల చేశారు. సుమారు 1000 మెగావాట్ల విద్యుత్‌ను పొరుగు దేశాలకు విక్రయించడం ద్వారా ఈ ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

దేశీయ అవసరాలు తీరిన తర్వాత మిగులు విద్యుత్‌ను ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ (%×జు‌-ఇ%) ద్వారా భారత్‌కు నేపాల్ విక్రయిస్తోంది. అంతేకాకుండా, హర్యానా, బీహార్ రాష్ట్రాలతో నేరుగా ద్వైపాక్షిక ఒప్పందాలు కూడా కుదుర్చుకుంది. మరోవైపు, భారత ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను ఉపయోగించుకుని బంగ్లాదేశ్‌కు కూడా రోజుకు 40 మెగావాట్ల విద్యుత్‌ను ఎగుమతి చేస్తోంది.ఇటీవల సంభవించిన వరదల కారణంగా 32 జలవిద్యుత్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని, అయినప్పటికీ విద్యుత్ ఎగుమతులపై ఎలాంటి ప్రభావం పడలేదని నేపాల్ విద్యుత్ అథారిటీ ప్రతినిధి రాజన్ ధాకల్ స్పష్టం చేశారు. "వరదల వల్ల దెబ్బతిన్న ప్రాజెక్టుల ఉత్పత్తి సామర్థ్యం తక్కువే. దానికి తోడు పండుగల సీజన్ కావడంతో దేశంలో విద్యుత్ వాడకం కూడా తగ్గింది. దీంతో ఎగుమతులకు ఎలాంటి ఆటంకం కలగలేదు" అని ఆయన వివరించారు.ఒకప్పుడు తీవ్రమైన విద్యుత్ కోతలతో సతమతమైన నేపాల్, 2021 నుంచి మిగులు విద్యుత్‌ను భారత్‌కు ఎగుమతి చేస్తూ కీలక ఆదాయ వనరుగా మార్చుకుంది. ప్రస్తుతం దేశంలో దాదాపు 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. 2035 నాటికి 28,500 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి, అందులో 15,000 మెగావాట్లను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట : రాజ్‌నాథ్ సింగ్

**దిల్లీలో జరిగిన రక్షా నవాచార్ సంవాద్ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్‌నాథ సింగ్ - ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట వేస్తున్నట్లు వెల్లడి**

జాతీయ భద్రత సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట వేస్తున్నట్లు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశీయ సంస్థల నుంచి రూ.1.20లక్షల కోట్లు విలువ చేసే ఆయుధాలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన మూడు ప్రధాన లక్ష్యాల ప్రాధాన్యత గురించి వివరించారు. మంగళవారం దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ కీలకమైన రక్షణ సామర్థ్యాల్లో స్వావలంబన సాధించాలని పేర్కొన్నారు. యుద్ధరంగంలో మారుతున్న పరిస్థితుల పట్ల ప్రభుత్వం పూర్తి అవగాహనతో ఉందన్నారు.

'భారత్ ఇప్పటికే ఆధునిక సాంకేతిక రంగాలలో ముందంజలో ఉంది. కానీ దేశాన్ని అగ్రగామిగా మార్చడానికి కొత్త, ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాల్లో మరింత అభివృద్ధి సాధించాలి. 2047 నాటికి వికసిత్ భారత్ మారాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నప్పుడు మూడు ప్రధాన అంశాలను గుర్తుంచుకోవాలి. మొదటిగా కీలక రక్షణ సామర్థ్యాలలో ఉన్నత స్థాయి స్వావలంబన సాధించాలి. రెండవది, రక్షణ రంగంలో ప్రపంచ ఎగుమతిదారుగా మారాలి. మూడవది, ఆధునిక సాంకేతిక రంగాలలో భారత్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు, కొత్త, ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాల్లో పురోగతి సాధించాలి. ఈ మూడు లక్ష్యాలను చేరుకోగలిగితే, భారత్‌ను 2047 నాటికి వికసిత దేశంగా మాత్రమే కాకుండా, రక్షణ ఆవిష్కరణలో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మార్చవచ్చు' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.ఆధునిక యుద్ధాలు సాంకేతికత ఆధారంగా మారిపోయాయని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఈ మార్పును స్పష్టంగా చూశామని చెప్పారు. డ్రోన్లు, యాంటీ-డ్రోన్ వ్యవస్థలు, వైమానిక రక్షణ వ్యవస్థలు వంటి నాన్-కాంటాక్ట్ వార్‌ఫేర్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఫలితంగా సవాళ్లు, బాధ్యతలు రెండు కూడా పెరిగాయని చెప్పారు. మనం ప్రస్తుత అత్యాధునిక సాంకేతికతలు ఏఐ, క్వాంటం టెక్నాలజీ వంటి వాటిని నేర్చుకోవాలని చెప్పారు. వాటినే కాకుండా ప్రపంచంలో ఇంకా ఆవిష్కరించని భవిష్యత్ సాంకేతికతలపైనా కూడా దృష్టి పెట్టాలని రాజనాథ్ సింగ్ పేర్కొన్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశీయ సంస్థల నుంచి రూ.1.20లక్షల కోట్లు విలువ చేసే ఆయుధాలు కొనుగోలు చేసినట్లు రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. '2021-22లో దేశీయంగా ఆయుధాల కొనుగోళ్లు దాదాపు రూ.74వేల కోట్లు ఉండేవి. కానీ 2024-25లో దేశీయంగా ఆయుధాల కొనుగోళ్లు రూ.1.20లక్షల కోట్లకు చేరాయి. ఈ మార్పు కేవలం డేటా మాత్రమే కాదు ప్రభుత్వ ఆలోచన విధానం కూడా. ఏటా రక్షణ శాఖ చేసే ఆయుధ కొనుగోళ్లలో 25శాతం సూక్ష్మ, చిన్న సంస్థల నుంచి సేకరించాలని విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం 350కిపైగా రక్షణ పరికరాలను సూక్ష్మ, చిన్న సంస్థల నుంచే కొనుగోలు చేస్తున్నాం.

## కాల్పుల భయాలు పటాపంచలు- కంటిచూపు లేకపోయినా మనసులను కదిలించే పాటలు



: ఆమె కళ్లతో ఈ ప్రపంచాన్ని చూడలేదు. కానీ మనుషులను బాగా అర్థం చేసుకోగలదు. వారి మనసులను తేలికపరిచే చక్కటి పాటలను పాడగలదు. ప్రతీ మదిలో భక్తిభావాన్ని రగల్చగలదు. మావోయిస్టుల కంచుకోటలోని పోలంపల్లి గ్రామానికి చెందిన ఆ బాలికను అందరూ 'సుక్మా లతా మంగేష్కర్' అని పిలుస్తుంటారు. ఆమె పాటలు బుల్లెట్ల కంటే పదునైనవని, తమ హృదయాల్లో నిలిచిపోయాయని గ్రామస్థులు అంటున్నారు. ఇంతకీ ఆ బాలిక కంటిచూపును ఎలా కోల్పోయింది ? సుక్మా లతా మంగేష్కర్ అనే పేరును ఎలా సంపాదించింది ? తుపాకీ కాల్పుల శబ్దాలతో ఏర్పడిన భయాలను ఆమె పాటలు ఎలా మటుమాయం చేశాయి ? ఈ కథనంలో తెలుసుకుందాం.ఆమె పేరు సోధి వీరే. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా పోలంపల్లి గ్రామానికి చెందిన సోధి లక్మా కుమార్తె. ఆయన డోర్నపాల్‌లోని ఒక మిల్లులో దినసరి కూలీగా పని చేస్తున్నారు. సోధి వీరే జన్మించిన కొన్నేళ్లకే కంటిచూపును కోల్పోయింది. పేదరికం కారణంగా ఆమెకు తల్లిదండ్రులు వెంటనే వైద్యం చేయించలేకపోయారు. దీంతో సోధి వీరేకు శాశ్వతంగా కంటిచూపు దూరమైంది. ఆకార్ సంస్థకు చెందిన గురుకుల పాఠశాలలో ఆమెను చదివించారు. అక్కడ సాధారణ విద్యతో పాటు సంగీతాన్ని కూడా నేర్పించారు. ఈవిధంగా పాటలు, గేయాలు, గీతాలను అద్భుతంగా ఆలపించడాన్ని సోధి వీరే నేర్చుకున్నారు. ప్రస్తుతం సుక్మాలోని పీఎం శ్రీ స్కూల్‌లో ఆమె ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నారు. కష్టాలను ఎదుర్కొంటూ, పేదరికం, వైకల్యంతో పోరాడుతున్నప్పటికీ సోధి వీరే ఎన్నడూ ఆత్మ స్థైర్యాన్ని కోల్పోలేదు. ఆత్మవిశ్వాసంతో ప్రతి కష్టాన్ని ధైర్యంగా ఎదుర్కొంది.పోలంపల్లి గ్రామంలో సోధి వీరే చాలా ఫేమస్. అందరూ ఆమెను 'సుక్మా లతా మంగేష్కర్' అని పిలుస్తుంటారు. ఈ ఊరి చుట్టూ ఉన్న అడవులు ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోట. ఈ అడవుల్లో గతంలో ఎన్నో ఎన్‌కౌంటర్లు జరిగాయి. రక్తపాతం చోటుచేసుకుంది. తుపాకీ కాల్పుల మోతల వల్ల ఇక్కడి ప్రజల మనసుల్లో భయాలు నాటుకుపోయాయి. ఈ భయాలు, ఆందోళనలను పటాపంచలు చేసే మహత్తర అస్త్రంగా సోధి వీరే గొంతుక మారింది. 'ఆవో గాయే మహిమా భోలేనాథ్ కి' లాంటి ఎన్నో భక్తిగీతాలతో పోలంపల్లి గ్రామస్థులను ఆమె చైతన్యవంతం చేస్తున్నారు. ఈ పాటలు విన్నవారు ఎవరైనా సరే సోధి వీరేకు కంటిచూపు లేదంటే అస్సలు నమ్మరు. ఆమె పాటల నుంచి తాము పొందిన స్ఫూర్తి గురించి వివరిస్తారు. ఊరిలోని ఆలయ సమావేశం, గ్రామసభల్లోనూ సోధి వీరే పాటలు పాడుతుంటుందని గ్రామస్థులు ఈటీవీ భారత్‌కు చెప్పారు. మ్యూజిక్ టీచర్ కావాలనేది సోధి వీరే జీవిత లక్ష్యమని, ఆమెకు సంగీతపరంగా మరింత శిక్షణ అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఉన్నతాధికారులు సహకారాన్ని అందించాలని వారు కోరారు.'సోధి వీరే భక్తి పాటలు పాడుతుంటే, దేవుడే ఆమె ద్వారా మాట్లాడుతున్నట్లు అనిపిస్తుంది. మా ఊరిలో జరిగే ప్రతీ పెద్ద కార్యక్రమంలోనూ ఆమె తప్పకుండా పాటలు పాడుతుంటుంది. మా అందరిలో భక్తిభావాన్ని పెంచుతుంది. సోధి వీరే పాటలు విని మాలోని భయాలు, ఆందోళనలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆమెకు ప్రభుత్వం చేయూతను అందించాలి. వారి కుటుంబాన్ని ఆదుకోవాలి' అని పోలంపల్లి గ్రామస్థుడు మాధవ్ భీమా అన్నారు.

'నా కూతురు సోధి వీరే చిన్నప్పుడే కంటి చూపు కోల్పోయింది. మా చేతిలో డబ్బుల్లేక అప్పట్లో సరైన చికిత్స చేయించలేకపోయాం. దేవుడు ఆమెకు కళ్లకు బదులుగా గొంతును బహుమతిగా ఇచ్చాడు. అందుకే సోధి వీరే అద్భుతంగా పాటలు పాడుతోంది. కంటిచూపు లేకపోయినా, ఆమె ఎప్పుడూ ఎవరిపైనా ఆధారపడదు. ప్రతీ పనిని స్వయంగా చేసుకుంటుంది. నా కుమార్తె పాటల ద్వారా సుక్మా జిల్లాలో ఫేమస్ అయినందుకు గర్వంగా ఉంది' అని సోధి వీరే తండ్రి సోధి లక్మా తెలిపారు.

'మా ఊరి వాళ్లు నన్ను సుక్మా లతా మంగేష్కర్ అని పిలుస్తుంటారు. నాది అంత పెద్ద స్థాయి కాదు. లతా మంగేష్కర్ ముందు నేను చాలా చిన్నదాన్ని. నా ప్రతిభకు ప్రభుత్వం మద్దతు, శిక్షణ అవసరం. మ్యూజిక్ టీచర్ కావాలనేది నా జీవిత లక్ష్యం. నా గొంతుక ద్వారా ఇతరులకు మనశ్శాంతిని అందిస్తున్నందుకు సంతోషంగా, సంతృప్తిగా ఉంది' అని సోధి వీరే చెప్పారు.

## నెట్ ఫ్లిక్స్ తో చేతులు కలిపిన కేంద్ర ప్రభుత్వం

యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఏవీజీసీ-ఎక్స్‌ఆర్) రంగాల్లో రాణించాలనుకునే భారతీయ విద్యార్థులకు ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ అండగా నిలవనుంది. ఈ రంగంలో నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ (ఐఐసీటీ), ఫిక్కీతో కలిసి నెట్‌ఫ్లిక్స్ ఒక కీలక ఒప్పందం కుదుర్చుకుంది.

ఫిక్కీ ఫ్రేమ్స్ 25వ ఎడిషన్ సందర్భంగా కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు సమక్షంలో ఈ మూడు సంస్థలు అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకాలు చేశాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా, ఐఐసీటీ విద్యార్థుల కోసం పాఠ్యప్రణాళిక (కరికులం) అభివృద్ధిలో నెట్‌ఫ్లిక్స్ సహకరించనుంది. అంతేకాకుండా, పరిశ్రమలోని నిపుణులతో విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాన్ని అందించేందుకు కృషి చేయనుంది.ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు వర్క్‌షాప్‌లు, మాస్టర్‌క్లాస్‌లు, గెస్ట్ లెక్చర్‌లు నిర్వహించనున్నారు. తద్వారా విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించి, వారిని పరిశ్రమకు సిద్ధం చేయనున్నారు. ఐఐసీటీతో కలిసి ఎంపిక చేసిన కొంతమంది ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు కూడా అందజేయనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది.

ఈ సందర్భంగా నెట్‌ఫ్లిక్స్ ఇండియా గ్లోబల్ అఫైర్స్ డైరెక్టర్ మహిమా కౌల్ మాట్లాడుతూ, "భారత ఏవీజీసీ రంగాన్ని బలోపేతం చేయాలన్న ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఈ ఒప్పందం కుదిరింది. ప్రతి సృజనాత్మక విద్యార్థికి సరైన అవకాశాలు కల్పించి, వినోద రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే మా లక్ష్యం" అని తెలిపారు.ఐఐసీటీ సీఈఓ డాక్టర్ విశ్వాస్ దేవ్‌స్కర్ మాట్లాడుతూ, "విద్యా రంగానికి, సృజనాత్మక పరిశ్రమకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ప్రపంచ స్థాయి శిక్షణతో తర్వాతి తరం కథకులను, టెక్నాలజీ నిపుణులను తయారు చేస్తాం" అని అన్నారు. ఫిక్కీ ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ ఫోరమ్ ఛైర్మన్ ముంజల్ ష్రాఫ్ కూడా ఈ ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. ఇది భవిష్యత్తుకు అవసరమైన ప్రతిభను ప్రోత్సహించడానికి, స్థిరమైన వృద్ధికి మార్గం సుగమం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## మరో విశిష్ట గౌరవం అందుకున్న మోహన్ లాల్...

భారతీయ సినీ రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటులలో ఒకరైన మోహన్‌లాల్‌కు సైన్యం నుంచి అరుదైన గౌరవం లభించింది. సమాజానికి ఆయన అందిస్తున్న విశిష్ట సేవలు, సాయుధ దళాలతో కొనసాగిస్తున్న అనుబంధాన్ని గుర్తిస్తూ భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆయన్ను ప్రత్యేకంగా సత్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మోహన్‌లాల్‌కు 'చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ కమెండేషన్ కార్డ్'ను అందజేశారు.ఆయనలోని సేవా స్ఫూర్తి, దాతృత్వం, సైన్యం పట్ల చూపిస్తున్న అపారమైన గౌరవానికి చిహ్నంగా ఈ ప్రశంసాపత్రాన్ని అందజేసినట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. మోహన్ లాల్ కు విశిష్ట పురస్కారంపై ఆర్మీ ఓ ప్రకటన చేసింది.దేశ నిర్మాణ కార్యక్రమాలలో, సైన్యం చేపట్టే మానవతా సహాయక చర్యలలో మోహన్‌లాల్ నిరంతరం అందిస్తున్న మద్దతుకు గుర్తింపుగా ఈ గౌరవం అందిస్తున్నట్టు సైన్యం వెల్లడించింది.సాయుధ దళాలకు మోహన్‌లాల్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని ప్రశంసించింది. ముఖ్యంగా, సైనికులను గౌరవించే కార్యక్రమాలలో ఆయన చురుకుగా పాల్గొనడం, యువత సైన్యంలో చేరేలా స్ఫూర్తి నింపడం, సమాజంలో సైన్యం పాత్రపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను ఆర్మీ ప్రత్యేకంగా కొనియాడింది.మోహన్‌లాల్ వంటి ప్రముఖులు సైన్యానికి మద్దతుగా నిలవడం వల్ల సాయుధ దళాలకు, పౌరులకు మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఈ సందర్భంగా ఆర్మీ పేర్కొంది. 'సేవ... దేశ ప్రథమ కర్తవ్యం' అనే స్ఫూర్తిని మోహన్‌లాల్ తన చర్యల ద్వారా ప్రతిబింబిస్తున్నారని అభిప్రాయపడింది. ఈ సత్కారం ద్వారా ఆయన నిబద్ధతకు తగిన గౌరవం ప్రకటిస్తున్నామని సైన్యం వివరించింది.మోహన్‌లాల్ కేవలం నటుడిగానే కాకుండా భారత టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో కూడా ఉన్నారు. 2009 మే నెలలో ఆయనకు ఈ గౌరవం దక్కింది. అప్పటి నుంచి ఆయన సైన్యంతో లోతైన సంబంధాన్ని కొనసాగిస్తూ, దేశ సేవ, క్రమశిక్షణ, జాతీయ భావం వంటి విలువలకు ప్రతీకగా నిలుస్తున్నారు. ముఖ్యంగా, 2024 ఆగస్టులో కేరళలోని వాయనాడ్‌లో సంభవించిన ప్రకృతి విపత్తు సమయంలో ఆయన స్వచ్ఛందంగా సహాయక చర్యల్లో పాల్గొని తన సేవాభావాన్ని చాటుకున్నారు.విశ్వశాంతి ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా మోహన్‌లాల్ దేశవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ఆయన ఫౌండేషన్ అలుపెరగని కృషి చేస్తోంది.

దిన పత్రిక
తొలి సమయం

బుధవారం 08 అక్టోబర్2025

## చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన మత ఉన్మాదులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి



తొలి సమయం నర్సింహులపేట అక్టోబర్ 7 :సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ పై మనువాద శక్తుల దాడి అమానుష చర్యలికెవిపిస్ , సిఐటియు ఎమ్మార్పీఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.భారత దేశ అత్యున్నత న్యాస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై మత ఉగ్రవాది రాకేష్ కిషోర్ అనే న్యాయవాది తన బూటు విసిరి దాడికి పాల్పటాన్ని కెవిపిఎస్, సిఐటియు ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు గునిగంటి మోహన్ కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల యాకుబ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొమ్మిరి ఉపేందర్ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సిర సతీష్ గార్లు మాట్లాడుతూ ఈ దాడి భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా చూడాలన్నారు. ఈ ఘటన దేశం యావత్తు ఉలికి పాటుకు గురిచేసిందన్నారు. ఇది యాదృచ్చికంగా జరిగింది కాదు.మనువాద ఆర్ఎస్ఎస్ ముసుగులో పథకం ప్రకారం గవాయ్ ని హత్యచేయాలనే కుట్రతోనే చేసిన దాడిగా చూడాలన్నారు. సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులోనే సీజేఐపై భౌతిక దాడికి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజుగా అభివర్ణించారు.న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు రాజ్యాంగానికి లోబడి కాకుండా మతం,దేవుళ్ళు,సనాతన ధర్మానికి లోబడి ఉండాలని ఆర్ ఎస్ ఎస్, బీజేపీ లు విస్తృతంగా ప్రచారం చేయడం వల్లనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయన్నారు. మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సే ను పూజించాలని చెప్పే భావజాల వ్యాప్తి వలన మత ఉగ్రవాదులు పెరిగి దాడులకు పూనుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజాస్వామ్యవాదులు, లౌకిక శక్తులు ఈ దాడిని ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు సర్వన్ మందుల పరశురాములు ఎమ్మార్ పీఎస్ మండల అధ్యక్షులు, దూరు ఉపేందర్ ,బి ఆర్ ఎస్ ఎస్ సి సెల్ నాయకులు మారపంగు వీరన్న నరేష్ సురేష్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో "ఏనుగు" గుర్తు కేటాయించిన ఈసీ:బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 7అన్ని జెడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు,రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జాతీయ పార్టీ హెూదాలో బహుజన సమాజ్ పార్టీకిహోఏనుగు" గుర్తును కేటాయించుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపునిచ్చిందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ తెలిపారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని కలిసిన అనంతరం బ్యాలెట్ పత్రంలో ఏనుగు గుర్తుకు రెండవ స్థానాన్ని కేటాయించినట్లు వెల్లడించారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బీఎస్పీ, బీజేపీ,ఆమ్ ఆద్మీ పార్టీ,సీపీఎం లాంటి పార్టీలు జాతీయ పార్టీలుగా గుర్తింపు పొందినట్టు అలాగే బీఆర్ఎస్,ఎంఐఎం,టీడీపీ,వైసీపీతో పాటు గుర్తింపు పొందిన మరికొన్ని పార్టీలకు గుర్తు కేటాయించినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జెడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈసీని కలిసినవారిలో పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్లు దాగిల్ల దయానంద్ రావు, నిషాని రాంచందర్, ఉపాధ్యక్షుడు శ్రీరామ్ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బోయిని చంద్రశేఖర్, ఈశ్వర్ బోడపట్ల, యం.ప్రభు కుమార్, యం.శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నాయిని ప్రణయ్ కుమార్ ఉన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొలి సమయం తొర్రూరు అక్టోబర్ 7పాలకుర్తి మండల కేంద్రంలో పెద్దవంగర మండల ముఖ్య నాయకులతో కలిసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అధ్యక్షత వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకం. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమన్వయంతో పనిచేయాలి అని పిలుపునిచ్చారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను వివరించండి. ప్రజల నమ్మకం గెలుచుకోవడం ద్వారా అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలి. మన లక్ష్యం కేవలం విజయం కాదు, ప్రజల్లో పార్టీకి మరింత బలం చేకూర్చడం కూడా అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ, ప్రతి గ్రామంలో పార్టీ బూత్ కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ తీరుపై, స్థానిక అభివృద్ధి అంశాలపై నాయకులతో చర్చించి వ్యూహాలు రూపొందించారు..

సమావేశంలో పెద్దవంగర మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పలు గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, యువనాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది..

# వాల్మీకి మహర్షికి పూలమాలలు సమర్పించిన బిఆర్ఎస్ మండల నాయకులు.

తొలి సమయం శ్రీరంగాపూర్ అక్టోబర్ 7 వాల్మీకి మహర్షికి పూలు సమర్పించి అనంతరం మండల నాయకులు వాల్మీకి సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది.కూజంతం రామారామేతి, మధురక్షారం,ఆరూహ్య, కవితాశాఖం ,వందే వాల్మీకి, కోకిలం ,,రామాయణం వంటి అమూల్యమైన గ్రంథాన్ని మనకందించిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పాల్గొని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం స్వీట్లు పంచడం జరిగింది.
ధర్మం, సత్యం, శాంతి విలువలను మనం స్మరించుదాం.
ఆయన చూపించిన నీతి మార్గంలో నడుచుకుంటూ, సమాజంలో శాంతి, ప్రేమలు విస్తరించాలని ఆకాంక్షిస్తూ%ొ% ప్రజలందరికీ ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ భారతీయ సనాతధర్మ వారధి.. లిహైందవ సంస్కృతీ పరిరక్షణ సారథి. ప్రపంచానికే విలువలను ప్రబోధించిన జ్ఞాననిధి, సద్గురు పరంపర పెన్నిధి. రాముడే ఈ జాతికిఆదర్శమని చాటిన ఆదికవి..
రామాయణమే మానవజీవన పారాయణమని చాటిన తేజోరవి.ఎన్నో రచనలు చేసి,, ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిన మహాకవి వాల్మీకి మహర్షి జయంతిసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆర్. వెంకటస్వామి,, మండల నాయకులు పృథ్వీరాజ్,,



మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆనంద్ రాజు,, మండల స్పెషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు,, ప్రధాన కార్యదర్శి విష్ణు సాగర్,, వాల్మీకి జిల్లా కన్వీనర్ నరేష్ నాయుడు,, వాల్మీకి మండల అధ్యక్షుడు సంపత్ నాయుడు,, వాల్మీకి గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసులు నాయుడు,, బిఆర్ఎస్ మండల నాయకులు ఎర్ర కృష్ణయ్య,, ఎస్ చంద్రయ్య,, ఎండి షఫీ,, రంగస్వామి,,రాము,, తోట రవి ,, శివ ,,తోట శేఖర్,, బాలచంద్రయ్య బొక్కలయ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

తొలి సమయం శ్రీరంగాపూర్ అక్టోబర్ 7శ్రీ రంగాపురం మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ గారు.శ్రీ రంగాపురం మండల కేంద్రంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.సంస్కృత ఆదికవి, శ్రీ రామాయణ మహాకావ్య రచయిత మహర్షి వాల్మీకి గారి జయంతి సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ గారు అందరికి శుభాకాంక్షలు తెలిపారు.రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ శ్రీ రామాయణాన్ని మహా కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహెూన్నతలు మహర్షి వాల్మీకి గారు అని కొనియాడారు.. ప్రజా ప్రభుత్వం వాల్మీకి జయంతిని అధికారిక సాంస్కృతిక కార్యక్రమంగా నిర్వహిస్తోన్న విషయాన్ని ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ గారు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామచందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, శ్రీరంగాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి గోవిందు,మండల రైతు కమిటీ అధ్యక్షులు రాముడు, మండల కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ సాగర్,మదిలేటి,మహేష్



గౌడ్ శీను,రవి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చందు వాల్మీకి సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపాలి

**30 పడకల ఆసుపత్రి నిర్మాణం**

**త్వరితగతిన ప్రారంభించాలి**

**రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేయాలి**

**వనపర్తి గడ్డపై జడ్పీ ఛైర్మన్ పీఠం మాదేబీసీ**

**పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్**

**రాచాల యుగంధర్ గౌడ్**

తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 7
పెబ్బేరు పట్టణం గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తరువాత చాలా సమస్యలతో సతమతమవుతుందని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం పెబ్బేరు పట్టణంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.పెబ్బేరు సంత ద్వారా వారానికి రూ.6.36 లక్షల మేర వచ్చే ఆదాయం ద్వారా పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టేవారని, సంత స్థలం వివాదం కోర్టు పరిధిలో ఉండటంతో పట్టణ అభివృద్ధి కుంటుపడిందన్నారు.ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.నాలుగు నెలల క్రితం పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 30 పడకల ఆసుపత్రి కోసం ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు కాని సదరు కాంట్రాక్టరు ఇప్పటిదాకా నిర్మాణ పనులు మొదలుపెట్టలేదని, ఎన్నో ఏళ్లుగా తీరని కలగా ఉన్న 30 పడకల ఆసుపత్రికి కాంగ్రెస్ ప్రభుత్వం మోక్షం కల్పించినా నిర్మాణానికి నోచుకోవడం లేదని,



కనుక ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి పెబ్బేరు సమీప మండలాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేలా చూడాలని కోరారు.పెబ్బేరు పట్టణంలో రెండేళ్ల కిందట ప్రారంభించిన వనపర్తి రోడ్డు విస్తరణ పనులు నేటికీ పూర్తికాకపోవడం శోచనీయమని, అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా నిధులు పుష్కలంగా ఉన్నా కొందరు పలుకుబడి ఉన్న ఇళ్ల యజమానులు తమ ఇళ్లను తొలగించుకోకపోవడంతో వారితో అధికారులు గట్టిగా మాట్లాడలేక రోడ్డు విస్తరణ పనులను నిలిపివేశారని, ఒక సైడు మాత్రమే వేసి మరో వైపు వేయలేకపోతున్నారన్నారని, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టరు వెంటనే స్పందించి పనులను ప్రారంభించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ఇచ్చిందని, అది కోర్టులో కేసు నడుస్తోందని, కోర్టు తీర్పు ఏదైనా సరే బీసీలకు 42% రిజర్వేషన్ మాత్రం తొలగిస్తే బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని, ఈసారి వనపర్తి గడ్డపై జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్, యశ్వంత్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతి



తొలి సమయం శ్రీరంగాపూర్ అక్టోబర్ 7
శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గ్రామ వాల్మీకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. వాల్మీకీ విగ్రహానికి పూలమాలలతో సత్కరించి స్వీట్ మిఠాయిలతో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గ్రామ వాల్మీకి పెద్దలు, యువకులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. తదనంతరం జయంతి కార్యక్రమం సందర్భంగా వాల్మీకి హిందువుల ఆరాధ్య దైవం శ్రీ రాముడి జీవిత చరిత్రను మనకి అందించి శ్రీ రామాయణ మహా కావ్యం రచించిన కారణజన్ముడు శ్రీ వాల్మీకి మహర్షి వారసులుగా తామంతా ఎంతో పుణ్యం చేసుకున్నామని, వారి జీవితం మాకెంతో ఆదర్శమని తెలిపారు. అదేవిధంగా వాల్మీకులను తక్షణమే ఎస్టి రిజర్వేషన్ లోకి చేర్చాలని మిగతా రాష్ట్రాల్లో బోయలు ఎస్సీ, ఎస్టీలుగా వున్నారని మన దగ్గర మాత్రం ఎస్టీలో లేకుండా తీసేసి బీసీలో చేర్చి ఏ రంగంలో కూడా బోయలు అభివృద్ధి నోచకుండా అన్యాయం చేశారని తెలిపారు. ఎలాంటి కులవృత్తి లేని వేటనే ప్రధాన వృత్తిగా అటవీ ప్రాంతంలో జీవించిన వాల్మీకి బోయలను ఎస్టీ రిజర్వేషన్ అమలుచేసి విధ్యావైద్యపరంగా, ఆర్థికపరంగా, రాజకీయంగా అన్ని రకాల వారికి ఎదిగే అవకాశం కల్పించాలని కోరారు. వాల్మీకి బోయలు అధికంగా ఉన్న ఉమ్మడి జిల్లాలో తగిన రాజకీయ ప్రాధాన్యత అన్ని పార్టీలు కల్పించాలని కోరారు. ఎన్నికల ముందు ఏ పార్టీ అయినా ఎస్టి రిజర్వేషన్ చేస్తామని చెప్పి హామీతో గద్దెనెక్కిన తర్వాత రిజర్వేషన్ అంశం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వహిస్తున్నారని, అమలు చేసేంతవరకు బోయ వాల్మీకులు ముందుకి కదలాలని, వాల్మీకి యువత ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో ఛైర్మన్ జగన్నాథం నాయుడు మాజీ ఉపసర్పంచ్ చంద్రుడు, మాజీ వార్డు నెంబర్ (జర్నలిస్ట్) శంకర్ నాయుడు, మాజీ విద్యా కమిటీ ఛైర్మన్ కృష్ణయ్య, బాలస్వామి, శ్రీనివాసులు, మురళి, వెంకటయ్య, ఎల్ల స్వామి, మెంటపల్లి రాజేష్ ,రాఘవేందర్, ప్రవీణ్ కుమార్, రమేష్, కావలి కృష్ణయ్య, లోకేష్, కావలి మూర్తి, ఉషన్న, బాలకృష్ణ నాయుడు, వెంకట్ స్వామి, వెంకటేష్, కొండయ్య గారి రాఘవేందర్, కృష్ణయ్య, గ్రామ వాల్మీకులు తదితరులు పాల్గొన్నారు.

తొలి సమయం
దిన పత్రిక
వాస్తవమే గమ్యం! గమనం!!
బుధవారం 08 అక్టోబర్2025

# తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా సోమారం నివాసికి డాక్టరేట్ ప్రదానం



తొలి సమయం తొర్రూరు అక్టోబర్ 7'చదువది యెంత గల్గిన రసజ్ఞత యించుక చాలకున్న, నా చదువు నిరర్థకంబు గుణసంయుతులెవ్వరు మెచ్చరెచ్చట' అన్నాడు భాస్కర శతకకర్త. భాస్కరుడు చెప్పిన మాటలను తు.చ. తప్పకుండా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం సోమవారం గ్రామ నివాసి గద్దల అనిల్ ఎస్సీ మాదిగ కడుపేద నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగి, ఎన్ని సమస్యలు ఎదురైనా చదువును విడిచిపెట్టకుండా డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుంచి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి చేతుల మీదుగా పీహెచ్డీ తెలుగు విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నాడు గద్దల అనిల్. సోమారం గ్రామం, లో 1వ తరగతి నుంచి 4వ తరగతి వరకు తొర్రూరులో, 5, 6 తరగతులు శారద హైస్కూల్లో, 10వ తరగతి కొండాపూర్‌లో పూర్తి చేశాడు. ఆ తరువాత ఇంటర్మీడియట్ సిఇసి(%జ.జు.జ%) విద్యను ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ జేఏసీ %ూూాఔ=-జీజ% నర్సంపేటలో పూర్తి చేసుకొని- డిగ్రీ బి ఏ హెచ్ టి పి( %దీ.ూ. ఎ.ూ%) విద్యను నిజాం కళాశాలలోను, ఎం.ఏ. తెలుగు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, టి.పి.టి. విద్యను నంద్యాల, ఎం.ఫిల్. విద్యను మద్రాసు విశ్వవిద్యాలయంలో పూర్తి చేశాడు. 'సరబాదముఖ్యప్రాణ్ రావు రచనలు - సమగ్ర పరిశీలన' పేరుతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డా. రజనీ గారి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథం సమర్పించి డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. అంతటితో ఆగకుండా తాను చదివిన చదువు నలుగురికి ఉపయోగపడేలా నిజామాబాదులో ఉన్న రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నౌలెడ్జి టెక్నాలజీస్ (%=+ఖఖు దీూూా=%)లో గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేస్తున్నాడు. ఈ సందర్భంగా సోమారం గ్రామ ప్రజలు తల్లిదండ్రులు, బంధుమిత్రులు, ఫ్రెండ్స్ గ్రామస్తులు ఆనందం వ్యక్తం శుభాకాంక్షలు తెలియ చేశారు.�ді

# ఎంఈఓ కార్యాలయాని డి ఈ ఓ దక్షిణామూర్తి ఆకస్మిక తనిఖీ




తొలి సమయం తొర్రూరు అక్టోబర్ 10తొర్రూరు మండలంలోని ఎంఈఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసినఈ సందర్భంగా పార్ట్-2 పాఠ్య పుస్తకాలు, పదవ తరగతి విద్యార్థులకు ఉద్దేశించిన అభ్యాస దీపికలు, రాగి జావ మెటీరియల్, అకాడమిక్ క్యాలెండరు ల పంపిణీ పై స్థితి గతులను తెలుసుకున్నారు.ఉపాధ్యాయుల హాజరు శాతం, విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా తగు చర్యలు తీసుకువాల్సిందిగా ఆదేశించారు.ప్రతి పాఠశాలలో విద్యార్థుల అభ్యసన స్థాయిల పెంపునకు ప్రణాళిక బద్ధమైన బోధన జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఉన్నత పాఠశాలల్లో బోధన అభ్యసన ప్రక్రియలో డిజిటల్ ఏక్విప్మెంట్స సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు.ఎంపిక చేయబడిన ప్రాథమిక పాఠశాలలు అమ్మాపురం, చెర్లపాలెం, హరిపిరాల ప్రతి రోజు అమలయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య సిబ్బంది మల్లేశం, భాస్కర్, అనిల్ పాల్గొనడం జరిగింది

# కొత్త రిజర్వాయర్ల ఏర్పాటుపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 7. ముఖ్యమంత్రి మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి తో ప్రత్యేక సమావేశం.గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటు.బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్ఘనపసముద్రం రిజర్వాయర్ ల్యాండ్ ఎక్వేషన్ నిధుల మంజూరు గురించి చర్చించిన ఎమ్మెల్యే వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి గారు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గ పరిధిలో నిర్మాణం చేపట్టబోయే పలు రిజర్వాయర్ లపై సుదీర్ఘంగా చర్చించారు.నూతనంగా నిర్మించబోయే గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్ నిర్మాణాలను చేపడితే నియోజకవర్గం పరిధిలో భవిష్యత్ తరాలకు సైతం సాగునీటి ఎద్దడి ఉండదని ఎమ్మెల్యే అభ్యర్థించారు.ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా ఖిల్లా ఘనపుర మండలంలోని ఘనప సముద్రం రిజర్వాయర్ ఏర్పాటు లో భూములు కోల్పోయిన అన్నదాతలకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కోరడంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే రైతులకు నష్టపరిహారం మంజూరు చేయనున్నట్లు తెలిపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సిజెఐ పై దాడిని ఖండించిన మాదిగ ఐక్యవేదిక

తొలిసమయం, సుజాతనగర్ అక్టోబర్ 7 : సుజాతనగర్ మండల మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడికి వ్యతిరేకంగా మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ఇది యావత్ దేశం తలదించుకునే చర్యగా భావించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిలో ఉన్న వ్యక్తికే నేడు రక్షణ లేకుండా పోయిందని దీనికి కారణం పాలకుల నిర్లక్ష్యమే అన్నారు. నిత్యం దేశంలో అసత్యాలను ప్రచారం చేస్తూ మత ద్వేషాలు పెంపొందించడం ద్వారా ఎంతటి హోదాలో ఉన్న వ్యక్తుల పైన కూడా దాడి చేయడానికి వెనకడుగు వేయడం లేదని ఈ సందర్భం మనకు తెలియజేస్తుందన్నారు. ఈ దాడికి ప్రధాన కారణం జస్టిస్ బి ఆర్ గవాయి అంబేద్కర్ వాది కావడమే నని రాజ్యాంగ రక్షణ కోసం నిరంతరం కృషి చేయడమేనని ఒక దళితుడు అత్యున్నత పదవిలో ఉండడం ఆధిపత్యదారులు ఎన్నటికీ ఒప్పుకోరని తెలిపారు. అంతర్జాతీయ తీవ్రవాదులు దేశంపై దాడి చేస్తే మనువాదులు సుప్రీంకోర్టు పై దాడి చేస్తున్నారని ఇలాంటి ఘటనలు భారత రాజ్యాంగానికి లౌకిక వాదానికి భారతదేశానికి చాలా ప్రమాదమని సుప్రీమ్ కోర్టు పై దాడి తీవ్రవాద దాడిగా పరిగణించి దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పాత్రధారులే కాకుండా సూత్రధారులను కూడా బయటికి తేవాలని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు దేశంలో ఎక్కడ జరగకుండా కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని ఈ ఘటనపై అన్ని వర్గాల ప్రజలు స్పందించి ముక్త కంఠంతో ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక మండల కార్యదర్శి గుండేటి వెంకట రాములు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, మాల సంఘం మండల నాయకులు మంచాల శ్రీను, బిసి నాయకులు మార్కు రాజు, ఐక్యవేదిక మండల నాయకులు తోకల వెంకటేశ్వర్లు, వేల్పుల రాజు, గంగపురి వెంకటేశ్వర్లు, మంద చంటి, తాళ్లూరి స్వామి, దాసు, గుర్రం భార్గవ్, వేల్పుల సంతోష్, కుక్కముడి ప్రసాద్, దంసలపూడి గాంధీ, గుర్రం పవన్, దంసలపూడి పవన్, గుర్రం వీరస్వామి, కుక్కమూడి జగదీష్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.




# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడి భారత రాజ్యాంగాన్ని అవమానించడమే

## నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

తొలి సమయం కొరవి అక్టోబర్ 7:స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు సలిపే కమ్యూనిస్టులను ఆదరించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు సిపిఐ కొరవి మండల కార్యవర్గ సమావేశం తురక రమేష్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ,బిజెపిలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కార%శీ% కోసం నిరంతరం పోరాటాలు జరిపే కమ్యూనిస్టులను ఈ ఎన్నికలలో బలపరచాలని పిలుపునిచ్చారు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై మనువాదుల ప్రతినిధి, సనాతన ధర్మం పేరుతో నిండు కోర్టులో దాడి చేయడానికి పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, మతోన్మాద ముసుగులో రాజ్యాంగ వ్యవస్థలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా దాడులు చేయడం బిజెపి పదేళ్ల పాలనలో పరిపాటిగా మారిందనీ, ఇలాంటి చర్యలతో రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేయాలని కుయుక్తులను బిజెపి బరి తెగించి అమలు చేస్తుందనీ,ఇలాంటి విధానాలు ప్రజాస్వామ్యానికి తీరని కళంకమని అన్నారు ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, దొంతు రామ్మూర్తి, బుడమ వెంకన్న, దూది కట్ల సారయ్య, రామగోని రవి, కలగూర నాగరాజు, బొల్లం ఉప్పలయ్య, నిలుగొండ నాగేశ్వర రావు, బొల్లు వెంకన్న, రేపకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్.

## చరిత్ర మరువని యోధుడు కొమురం భీమ్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ.

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 07.ఈరోజు ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీమ్ గారి వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే %ఔ% బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ మరియు మండల ముఖ్య నాయకుల పార్టీ శ్రేణులతో కలిసి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు గారు ఇల్లందు పట్టణంలోని స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్ రావు గారు మాట్లాడుతూ.ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి కొమురం భీమ్ గారు అని, 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిన యోధుడు కొమరం భీమ్ గారు అని కొనియాడారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు కొమురం భీం గారు అని గుర్తు చేసుకున్నారు. ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమరం భీమ్ గారని, స్వయం పాలన అస్తిత్వ ఉద్యమాలకు వేగుచుక్క కొమరం భీమ్ గారు అని కొనియాడారు. అటువంటి మహనీయునికి ఇవే మా ఘన నివాళులు అని గుర్తు చేసుకుంటూ నివాళులర్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలోఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి నెమలి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ, పింకీ లోదు, ఇల్లందు మండల మహిళా విభాగం వద్దేపల్లి రాజేశ్వరి,సోషల్ మీడియా మరియు యువజన నాయకులు. గిన్నారపు రాజేష్, సత్తాల హరి కృష్ణ, కొంటూ రవికాంత్, ఇల్లందు మండల%ఔ% పట్టణ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె గాజి, మసూద్ రబ్, ఇల్లందు పట్టణ నాయకులు ,సదరం మహేష్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జిగా పొద్దుటూరి నాగేశ్వరరావు నియామకం

## హర్షం వ్యక్తం చేసిన జిల్లా ఆర్యవైశ్య నాయకులు

తొలి సమయం, ఇల్లందుక్టోబర్, 07. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, ఆర్యవైశ్య సంఘం ఇల్లందు మండల అధ్యక్షులు పొద్దుటూరి నాగేశ్వరరావు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జిగా నియమితులయ్యారని ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ మేరకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ నియామకంతో జిల్లా ఆర్యవైశ్య సమాజం ఉత్సాహంలో మునిగిపోయింది.

జిల్లాలో ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూ, సేవా కార్యక్రమాల్లో ముందుండే నాగన్నకు ఈ కీలక పదవి లభించడం పట్ల ఇల్లందు ఆర్యవైశ్యులు, పట్టణ ప్రముఖులు, వ్యాపార వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా పొద్దుటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నియామకం నా జీవితంలో మరో బాధ్యతతో కూడిన సవాలు అన్నారు.

నాపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించిన కల్వ సుజాత గారికి, నా వెన్నంటి నిలిచిన ఆర్యవైశ్య సమాజానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.


ఆర్యవైశ్యుల సంక్షేమం, విద్య, ఉపాధి రంగాల్లో నూతన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తాను అని అన్నారు. నాగేశ్వరరావుకు ఆర్యవైశ్య సంఘంలో జిల్లా స్థాయిలో కీలక పదవి లభించిన నేపథ్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మరి కొంతమంది ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, కండె రమేష్, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, తదితరులు నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.



దిన పత్రిక
తొలి సమయం
బుధవారం 08 అక్టోబర్2025

# పేదలకు వైద్య సేవలకు అండగా

# ముఖ్యమంత్రి సహాయ నిధి



VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.10799/CMRF-LOC/2025, Dated:07-10-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI Dr.RAM CHANDER NAIK JATOTH, Hon'ble MLA DORNAKAL - GOVT WHIP, dt.:04-10-2025
2. LOC Lr.No. 9329/CMRF/LOC/2025, Dated:

@@@

In view of the patient condition, the Hon'ble Chief Minister desires that the treatment of AMGOTHU RAMESH , S/O A RATHIRAM, 1-10, KOTHA THANDA, MANNEGUDEM, SEEROLE, MAHABUBABAD, MAHABUBABAD to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**2,00,000** (**Rupees Two Lakh Only**) in addition to the previous LOC. Dated .

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI Dr.RAM CHANDER NAIK JATOTH,
Hon'ble MLA DORNAKAL - GOVT WHIP

Copy to:
AMGOTHU RAMESH ,
S/O A RATHIRAM,
1-10, KOTHA THANDA, MANNEGUDEM, SEEROLE,
MAHABUBABAD, MAHABUBABAD

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

తొలి సమయం దంతాలపల్లి అక్టోబర్ 7: పేదలకు వైద్య సేవలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 4.50 లక్షల సహాయంపేద మరియు మధ్యతరగతి వర్గాల రోగులకు వైద్య సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) ద్వారా నిరంతరం కృషి చేస్తోంది.

ఈ క్రమంలో, డోర్నకల్ నియోజకవర్గ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ ప్రత్యేక ప్రయత్నాల ఫలితంగా, మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ నియోజకవర్గ, సీరోల్ మండలం, కొత్త తండా మన్నెగూడెం గ్రామానికి చెందిన అంగోత్ రమేష్ (తండ్రి రాతిరామ్) కి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రెండు ఎల్ఓసీలు మంజూరయ్యాయి.ఎల్ఓసీ 1: రూ. 2,50,000ఎల్ఓసీ 2: రూ. 2,00,000మొత్తం సహాయం: రూ. 4,50,000ఈ ఆర్థిక సహాయంతో రమేష్ గారు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలు పొందనున్నారు.

పేదలకు అండగా నిలిచే ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా అనేక మంది రోగులు లబ్ధి పొందుతున్నారు. సహాయాన్ని మంజూరు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్కి లబ్ధిదారులు, స్థానిక ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.


## పాలస్తి నాపై ఇజ్రాయిల్ దాడి పై ఏఐవైఎఫ్ నిరసన




తొలి సమయం, వనపర్తిఅక్టోబర్, 07.వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పాలస్తి నాపై ఇజ్రాయిల్ దాడిపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ఇన్చార్జి రమేష్, జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ మాట్లాడారు. అమెరికా ప్రేరేపణతో పాలస్థి నాపై ఇజ్రాయిల్ దాడి దుర్మార్గమన్నారు. పిల్లలు వృద్ధులు ఎందరో ప్రాణాలు కోల్పోయారని ఇజ్రాయిల్ దాడిని అమెరికా విధానాన్ని ప్రపంచం ఖండించాలన్నారు. యుద్ధం ఆపాలని ప్రపంచశాంతి వర్ధిల్లాలని, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని నినాదాలు చేశారు. ఇజ్రాయిల్ యుద్ధం ఆపకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ శ్రీనివాసులు మహమ్మద్ ఎండి నదీమ్ వంశీ లక్ష్మీనారాయణ బాలిమియా తదితరులు పాల్గొన్నారు.

## సి.జె.ఐ పై దాడిని ఖండిస్తూ విద్యార్థి సంఘుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

## పి.డి.ఏస్.యు - ఏస్.ఎఫ్.ఐ - పి.డి.ఏస్.యు.



తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 07. సి.జె.ఐ పై దాడిని నిరసిస్తూ ఈరోజు పి.డి.ఏస్.యు - ఎస్.ఎఫ్.ఐ - పి.డి.ఏస్.యు ఆధ్వర్యంలో జెకె కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి బి.అభిమన్యు, పి.డి.ఏస్.యు జిల్లా కార్యదర్శి డి. ప్రణయ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.విజయ్, జె.గణేష్ మాట్లాడారు.

నిన్నటి రోజున దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న సమయంలో జస్టిస్ గవాయి పై లాయర్ రాకేష్ కిషోర్ చెప్పు విసరటం, సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించబోమంటూ నినాదాలు చేయడం రాజ్యాంగం మీద దాడినని రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అని వారు పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని మతతత్వ సంస్థలు భారత రాజ్యాంగం స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్న సందర్భంలో ఈ సంఘటనలన్నీ కూడా అందుకు ఊతమిచ్చేలా ఉన్నాయి. దేశంలో ఇప్పటికే మతోన్మాద దాడులు తీవ్రంగా జరుగుతున్న సమయాన సాక్షాత్తు సుప్రీంకోర్టులో జడ్జిపై దాడి జరగడం అంటే మతోన్మాద దాడులు ఎంతటి స్థాయికి చేరుతున్నాయో అర్థం చేసుకోవాలని జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని లాయర్ రాకేష్ పై చట్టపరమైన కఠిన చర్య తీసుకోవాలని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిషన్, అరుణ్, ప్రవీణ్, శివ, పి.డి.ఎస్.యు నాయకులు వెంకటేష్, సతీష్, విక్రమ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి మండలం వేములపల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరిక



తొలి సమయం దంతాలపల్లి అక్టోబర్ 7దంతాలపల్లి మండలానికి చెందిన వేములపల్లి గ్రామ వాస్తవ్యులు పలువురు మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకిగుమ్మడవెల్లి మహేందర్ గుమ్మడవెల్లి శ్రీకాంత్ గుమ్మడవెల్లి మహేష్ గుమ్మడవెల్లి శ్రీకాంత్ గుమ్మడపల్లి చరణ్ గుమ్మడవెల్లి మనోజ్ సమక్షంలో గుండగాని యాకయ్య, కురియవుల గణేష్,ప్రవీణ్, విజయ్ నవీన్, మనోజ్ సురేష్ , పలువురు చేరినారు

# కొమురం భీమ్ చరిత్రను మూడు జిల్లాల కే

# పరిమితం చెయ్యడాన్ని కండిస్తున్నాం.

**మేడారానికి ముస్తాబు అవుతున్న 150 ఇలవేల్పులు, కొండరెడ్లు, నాయిక పాడ్స్ సెంచులు, జాతరల ను కూడా రాష్ట్ర పండుగ లుగా గుర్తించి 15 కోట్ల నిధులు కేటాయించాలని, ఆదివాసి 9 తెగల జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ అన్నారు ఆదిలాబాద్ జోడే గాడ్ లివద్ద కొమరం భీం వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల వేసి నివాళ్లు అర్పించారు, ఈ సందర్భంగా మరియు మీడియా పాయింట్ వద్ద ఆదివాసీ 9 తెగల జాక్ చైర్మెన్ చుంచురా మకృష్ణ మాట్లాడుతూ... నీళ్లు నిధులు,స్వయం పాలన కోసం, ప్రాణాలు అర్పించిన వీరచరిత్ర పురుషుడు కొమురం భీం ను కేవలం మూడు, ఉమ్మడి ఆదిలాబాద్, అసిఫాబాద్,కొమురంభీం మంచిరియాల జిల్లాలకే కుమరం భీం ను పరిమితం చేయడాన్ని 9తెగల జాక్ గా కండిస్తున్నాం అన్నారు**








**తొలి సమయం, డెస్క్ హైదరాబాద్ అక్టోబర్ 7 :** రాష్ట్రానికే కాదు దేశానికే ఆదర్శంగా నిలిచిన ఆదివాసి ఆస్తిత్వం ఉద్యమ సూచిక, మరియు నీళ్లు ఆడవి జమీన్ కోసం ప్రణాలిచ్చిన వీరుడు అన్నారు. అతని వర్ధంతి రోజున మూడు జిల్లాల్లోనే సెలవు ప్రకటించడాన్ని యావత్ 9 తెగల ఆదివాసీ జాతులు కండిస్తున్నాయి అన్నారు, సమ్మక్క జాతర కు కూడా మూడు రోజులు సెలవు ప్రకటన చెయ్యాలి,అన్నారు,కుమరంభీం వర్ధంతి ని రాష్ట్ర పండుగగా గుర్తించి నప్పటికీ నిధులు కేటాయించడం లో ఫెయిల్ అయ్యిందన్నారు, బాద్యులు ఎవరైతే ఉన్నారో వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని త్వరలో సి ఏం ముఖ్య మంత్రి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క కు నివేదిక ఇస్తామన్నారు,

కొమరం భీం, బిర్సాముండా, సోయంగంగులు, రాంజీ గోండ్, సమ్మక్క సరక్క జంగు బాయి, కేస్లాపూర్ జాతర, నాయక్ పొడ్స్, చెంచు కొండరెడ్ల జాతరలు పండుగలు రాష్ట్ర పండుగలుగా గుర్తించాలి,
సమ్మక్క జాతర కు 150 ఇలవేల్పులు రాబోతున్నాయని. వేటన్నిటికి గాను సమ్మక్క జాతరకు ప్రకటన చేసిన 150 కోట్లనుండి 15కొట్లు కేటాయించి ప్రకటన చెయ్యాలి అని డిమాండ్ చేసారు మాపిల్లలకు వీరందరి చరిత్రలు తెలువాలి అంటే మా పోరాటం ఆగదు అన్నారు, వీరందరి జయంతి వర్ధంతులు అధికార యుతంగా జరిగించాలి అన్నారు చట్ట భద్దత లేదని దాదాపుగా మా జాతికి చైతన్యం తెచ్చాం అన్నారు. ఇక ఉద్యమం ఆగే ప్రసక్తి లేదు అన్నారు విద్యా, ఉద్యోగాలు ఉపాధి లేక ఆదివాసీలు అలమటిస్తున్నారు అన్నారు,
ఎక్కడో కర్ణాటక లో బీసీ గ ఉన్న సేవాలాల్ పండుగ రాష్ట్రము మొత్తంగా జరుపుకోవడం, కోట్ల నిధులు విడుదల చేయడాన్ని విడ్డూరంగా భావిస్తున్నాం అన్నారు ప్రొఫసర్ సీతారాం నాయక్ రాసిన పుస్తకం ఆధారంగా లంబాడీల ఎవరో రేపు సుప్రీం కోర్టు తెలియ జేస్తుంది అన్నారు.
వాళ్లే స్వతహాగా రాజ్ పుత్ లమని, బ్రాహ్మన్స్ కు సంబంధించిన వారమని, గోర్ బంజారైమని రాజస్థాన్ నుంచి ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చామని చెప్పుకుంటున్నారని అన్నారు.ఇవ్వన్నీ గమనిస్తున్న సుప్రీం కోర్టు తెలియజేస్తుంది అన్నారు

దిన పత్రిక
తొలి సమయం
బుధవారం 08 అక్టోబర్2025

## రాత్రిపూట నా భార్య నాగినిగా మారుతోంది - కాపాడండి ప్లీజ్: భర్త వేడుకోలు



తన భార్య రాత్రిపూట పాము(నాగిని)గా మారి ఇబ్బందులకు గురి చేస్తుందని ఓ వ్యక్తి అధికారులను ఆశ్రయించాడు. రాత్రి సమయంలో బుసలు కొడుతూ భయపెడుతుందని, తాను నిద్రపోలేకపోతున్నానని బాధను వ్యక్తం చేశాడు. అందుకే తనకు రక్షణ కల్పించాలని మొరపెట్టుకున్నాడు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సీతాపుర్‌లో ఇటీవల జరిగిందీ వింత సంఘటన.

జిల్లాలోని మహ్మూదాబాద్ మండలంలోని లోధాసా గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు మెరాజ్ అక్టోబర్ 4న జరిగిన 'సమాధాన్ దివాస్' (ప్రజా ఫిర్యాదుల పరిష్కార రోజు)కు హాజరయ్యాడు. ఆ సమయంలో జిల్లా మేజిస్ట్రేట్ అభిషేక్ ఆనంద్ ముందుకు మెరాజ్ వెళ్లాడు. తన భార్య నసిమున్ మానసికంగా అస్థిరంగా ఉందని తెలిపాడు. నాగిన్ (ఆడ పాము)గా మారి రాత్రులు భయపెడుతోందని తెలిపాడు.

బుసలు కొడుతూ తనను భయపెడుతుందని మెరాజ్ చెబుతున్నాడు. స్థానిక పోలీసులను పదే పదే సహాయం కోరినప్పటికీ, వారు ఎటువంటి చర్య తీసుకోలేదని తెలిపాడు. దీని వల్ల తాను జిల్లా యంత్రాంగం నుంచి సహాయం కోరుతున్నానని చెప్పాడు. ఈ మేరకు ఫిర్యాదు అందించాడు. దీంతో ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మెరాజ్ ఫిర్యాదుతో ఆశ్చర్యపోయారని తెలుస్తోంది.

అయితే జిల్లా మేజిస్ట్రేట్ పోలీసులను మెరాజ్ ఫిర్యాదును పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తమకు ఫిర్యాదు అందిందని, దర్యాప్తు చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఆ తర్వాత పూర్తి విషయాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు.

మరోవైపు, కొద్ది రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరు ఫాలోవర్స్ తగ్గారంటూ భర్తపై ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఝూరండ్‌లో జరిగిందీ ఘటన. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హాపుర్ జిల్లాలోని పిలువా పోలీస్‌స్టేషన్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, గౌతమ్ బుద్ధ నగర్‌లోని దాద్రికి చెందిన యువకుడిని కొద్ది రోజుల క్రితం వివాహం చేసుకుంది. ఆ తర్వాత భర్తతో పలు కారణాల వల్ల ఇంట్లో గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయింది. ఇటీవల తన భర్తపై పిలు□వా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. భార్యాభర్తలిద్దరినీ కౌన్సిలింగ్‌కు పోలీసులు పిలిపించారు. అప్పుడు ఆమె చెప్పిన మాటలకు వారు షాకయ్యారు!తన భార్య ఇంటి పనులు చేయకుండా, ఎప్పుడు రీల్స్ చేస్తూ బిజీగా ఉంటుందని భర్త పోలీసులకు తెలిపాడు. సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్ తగ్గినప్పుడు ఆహారం పెట్టడం లేదని చెప్పాడు. అదే విధంగా తన భర్త ఎప్పుడు ఇంటి పనులు చెబుతూనే ఉంటాడని, ఆ సమయంలో తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరి ఫాలోవర్స్‌ను కోల్పోయానని తెలిపింది. అలా 3-4 గంటలపాటు కౌన్సిలింగ్ జరిగింది. చివరకు సోషల్ మీడియాలో రోజూ రెండు రీల్స్ షేర్ చేస్తానని భార్య చెప్పడంతో భర్త అంగీకరించాడు. ఇద్దరూ కలిసి వెళ్లిపోయారు. ఈ మేరకు పోలీసులు అధికారులు తెలిపారు. ఇద్దరూ తమ తప్పులను అంగీకరించి ఒకరితో ఒకరు రాజీపడి, భవిష్యత్తులో ఇలాంటి పనులు చేయనని హామీ ఇచ్చారని పోలీసులు చెప్పారు.

## 'బిహార్‌లో ఎన్డీఏ సంగతి అంతే' లాలూ యాదవ్ సెటైరికల్ ట్వీట్ వైరల్



: బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆర్జేడీ (రాష్ట్రీయ జనతాదళ్) అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ అధికార పక్షంపై తనదైన శైలిలో చలోక్తిని సంధించారు. క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నా ఆయనలో చమత్కారం ఏమాత్రం తగ్గలేదని మరోసారి నిరూపించారు. తనదైన చమత్కారమైన శైలిలో సోమవారం ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారం నుంచి పారిపోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఇంతకీ ఆయన చేసిన ట్వీట్‌లో ఏముందు తెలుసుకుందాం.

- నౌ దో గ్యారహ్" అని లాలూ ప్రసాద్ యాదవ్ ట్వీట్ చేశారు. ఆయన పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. రాజకీయాల్లో లాలూ యాదవ్ తన ప్రత్యర్థి పార్టీలను సెటైరికల్‌గా విమర్శిస్తుంటారు. ఆయన వేసిన జోక్‌ను గానీ, విమర్శను గానీ అర్థం చేసుకోవడానికి చాలా సమయం పడుతుంది. సరిగ్గా అలాంటి విమర్శనే ఇప్పుడు ట్విట్టర్ వేదికగా లాలూ వదిలారు."చా అండ్ గ్యారహ్" (6,11 ) అంటే, ఇది బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తేదీల గురించి లాలూ ప్రస్తావించారు. బిహార్‌లో ఎన్నికలు రెండు దశల్లో జరగనున్నాయి. అంటే మొదటి వ్యాఖ్య ఎన్నికల తేదీలను సూచిస్తుంది. రెండో పాదంలో అధికార కూటమిని ఉద్దేశించి 'ఎన్డీఏ' గురించి ప్రస్తావించారు. మూడో వ్యాఖ్యంగా ఆయన రాసిన 'నౌ దో గ్యారహ్' అనేది ఆయన ప్రత్యేకతను చెబుతుంది. "నౌ దో గ్యారహ్ హెూనా" అనేది హిందీ జాతీయం. దీనర్థం పారిపోవడం, మాయమైపోవడం లేదా తప్పుకోవడం. దీన్ని ప్రాస కోసం ఇక్కడ లాలూ వినియోగించినట్లు తెలుస్తోంది.అంటే రెండు దశల ఎన్నికలు ముగిసిన తర్వాత అధికార ఎన్‌డీఏ కూటమి తప్పుకోవడవం లేదా పారిపోవడం ఖాయమన్న కోణంలో లాలూ కామెంట్ చేశారు. ఎన్నికల తేదీలను ఈసీ ప్రకటించిన ఒక రోజు తర్వాత ఆయన ఈ ట్వీట్ చేయడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే లాలూ ప్రసాద్ యాదవ్ బిహార్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఆయన తరచుగా డబుల్ ఇంజిన్ ప్రభుత్వంపై వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేస్తుంటారు. ఇప్పుడు కూడా అదే ధోరణిలో పోస్ట్ పెట్టారు. మరో పోస్ట్‌లో ఆర్జేడీ చీఫ్, నీతీష్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, ఆయన పర్యవేక్షణలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని ఆరోపించారు.

ఎన్నికల తేదీ ప్రకటించిన వెంటనే, నవంబర్ 14 తర్వాత అధికారంలో ఉండదని ఆర్జేడీ ముఖ్యనేత తేజస్వీ యాదవ్ జోస్యం చెప్పారు. గ్రాండ్ అలయన్స్ ప్రభుత్వం ఏర్పడుతుందని పేర్కొంటూ పోస్ట్ పెట్టారు. బిహార్ ప్రజలు 20 సంవత్సరాల కష్టాన్ని పరిగణనలోకి తీసుకుని బలహీన ముఖ్యమంత్రిని పదవి నుంచి తొలగిస్తారని కూడా ఆయన పేర్కొన్నారు.

మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల తేదీలను సోమవారం ఈసీఐ ప్రకటించింది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎన్నికల కమిషన్ ఎన్నికల తేదీలను ప్రకటించిన తర్వాత, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా బిహార్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డీఏ) మరోసారి నిర్ణయాత్మక ఆధిక్యాన్ని పొందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు."ప్రజాస్వామ్య గొప్ప పండుగ"గా అభివర్ణించినందుకు బిహార్ ప్రజలను అమిత్ షా అభినందించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో, ఎన్డీఏ ప్రభుత్వం బిహార్‌ను జంగల్ రాజ్

# దసరా సెలవులను అక్టోబర్ 18 వరకు పొడిగించిన పొరుగు రాష్ట్రం- కారణం ఇదే!

కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొనసాగుతున్న సామాజిక-ఆర్థిక-విద్య (కుల గణన) సర్వేను సజావుగా పూర్తి చేసేందుకు, అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలకు అక్టోబర్ 18 వరకు దసరా సెలవులు పొడిగించింది. మంగళవారం క్యాస్ట్ సర్వే పురోగతిని సమీక్షించిన తరువాత కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు దసరా సెలవులను పొడిగించినట్లు స్వయంగా ప్రకటించారు."రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో సామాజిక-ఆర్థిక-విద్య సర్వే ఇంకా పూర్తి కాలేదు. వాస్తవానికి ఈ సర్వే చేస్తున్న వారిలో ఎక్కువ మంది పాఠశాల ఉపాధ్యాయులు. అందుకే ఈ సర్వే సజావుగా పూర్తి చేయడం కోసం ప్రభుత్వం దసరా సెలవులను పొడిగించాలని నిర్ణయించింది. అయితే రానున్న నెలల్లో అదనపు తరగతులు నిర్వహించి, పాఠ్య ప్రణాళికను పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించాం."కర్ణాటకలో సామాజిక-ఆర్థిక-విద్య సర్వే సెప్టెంబర్ 22న ప్రారంభమయ్యింది. ఇది ఈ రోజు (అక్టోబర్ 7)తో పూర్తి కావాల్సి ఉంది. అయితే సాంకేతిక లోపాల వల్ల ఇంకా సర్వే పూర్తి కాలేదు. స్పష్టంగా చెప్పాలంటే, ఈ సర్వే చేపడుతున్న వారిలో ఎక్కువగా పాఠశాల ఉపాధ్యాయులే ఉన్నారు. పాఠశాలలు కనుక తెరిస్తే, వీరు వెళ్లి పాఠాలు చెప్పాల్సి ఉంటుంది. లేదా స్కూల్స్‌కు వెళ్లకుండా సర్వే నిర్వహించాల్సి ఉంటుంది. ఏదైనా ఇబ్బందే. అందుకే ప్రభుత్వం దసరా సెలవులు పొడిగించాల్సి వచ్చింది. ఎందుకంటే, కర్ణాటకలో ఈ సర్వే పనుల కోసం దాదాపు 1.2 లక్షల మంది పాఠశాల ఉపాధ్యాయులను నియమించడం జరిగింది.కర్ణాటకలో అక్టోబర్ 12 నుంచి పీయూ విద్యార్థులకు మిడ్ టర్మ్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనితో ప్రభుత్వ పీయూ కళాశాలల లెక్చరర్లకు సర్వే డ్యూటీ నుంచి మినహాయింపు ఇచ్చారు. కర్ణాటక రాజధాని నగరమైన బెంగళూరులో అక్టోబర్ 3న ప్రారంభమైన ఈ సర్వే అక్టోబర్ 19 నాటికి ముగిసే అవకాశం ఉంది. "గ్రేటర్ బెంగళూరు ప్రాంతంలో ఎన్నికల విధులు ఉన్నందున సర్వే ఆలస్యంగా ప్రారంభమైంది. అయితే వెనుకబడిన తరగతుల (బ్యాక్‌వర్డ్ క్లాసెస్) కమిషన్ అక్టోబర్ 19 నాటికి సర్వే పూర్తి చేస్తామని చెప్పింది" అని సీఎం సిద్ధరామయ్య అన్నారు.వారికి రూ.20 లక్షల పరిహారం!ఈ సర్వే నిర్వహిస్తున్న సమయంలో మరణించిన ముగ్గురు ఉపాధ్యాయుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.20



లక్షలు చొప్పున పరిహారం అందిస్తామని సీఎం సిద్ధరామయ్య తెలిపారు. "సర్వే చేస్తున్నప్పుడు ముగ్గురు ఉపాధ్యాయులు మరణించారు. కారుణ ప్రాతిపదికన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.20 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది" అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కర్ణాటక వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్‌పర్సన్ మధుసూదన్ నాయక్ పాల్గొన్నారు.

కర్ణాటకలో 'కులగణన'గా ప్రసిద్ధిగాంచిన రాష్ట్ర సామాజిక విద్యాసర్వేను చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇంతకు ముందు ప్రకటించారు. రాజ్యాంగంలో పొందుపరచినట్లుగా, రాష్ట్రంలోని 7 కోట్ల మందికి సామాజిక న్యాయం చేయడానికి, ప్రతి కుటుంబానికి సమాన అవకాశాలను కల్పించడానికి ఈ సర్వే ఒక కీలకమైన అడుగు అని ఆయన చెప్పారు. కనుక ఈ సర్వేలో పౌరులు పాల్గొనాలని, సర్వేయర్లు అడిగిన అన్ని ప్రశ్నలకు ప్రజలు నిజాయతీగా సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

సర్వే సమయంలో అందుబాటులో లేని వారికి అలాగే ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు చేశారు. కర్ణాటక రాష్ట్ర కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ చట్టం, 1995లోని సెక్షన్ 11(1)ని ఉటంకిస్తూ, జూన్ 12న కర్ణాటక మంత్రివర్గం కొత్త సర్వేను ఆమోదించింది. ఇది ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జాబితాను సవరించాలని ఆదేశించింది.

# టూరిస్ట్ బస్సుపై పడ్డ కొండచరియలు- 18 మంది మృతి

హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పుర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. టూరిస్టు బస్సుపై కొండచరియలు విరిగిపడడంతో ఘటనలో 18 మంది మృతి చెందారు. అనేక మంది గాయపడ్డారు. ప్రమాదం సమయంలో 30-35 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయినట్లు సమాచారం. వారిని బయటకు తీసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హరియాణాలోని రోహ్‌తక్ నుంచి హిమాచల్ లోని ఘుమర్విన్‌కు ప్రైవేటు బస్సు బయలుదేరింది. అయితే ఝండూతా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బలూఘాట్ ప్రాంతానికి చేరుకోగానే కొండచరియలు విరిగి వాహనంపై పడ్డాయి. బస్సు మొత్తం శిథిలాల కింద చిక్కుకుపోయింది. దీంతో సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకున్నారు.హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. పలువురిని ప్రాణాలతో బయటకు తీసినట్లు సమాచారం. వెంటనే స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. పలువురు చనిపోయిన వార్త తనను తీవ్రంగా కలిచివేసిందని సుఖు తెలిపారు.

"బిలాస్‌పుర్ జిల్లాలోని ఝండూతూ అసెంబ్లీ నియోజకవర్గంలోని బలుఘాట్ (భల్లు వంతెన) సమీపంలో భారీ కొండచరియలు విరిగిపడిన వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. భారీ కొండచరియలు పడిపోవడంతో ప్రైవేట్ బస్సులోని అనేక మంది మరణించిన విషాద వార్త నాకు అందింది. చాలా మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. రెస్క్యూ ఆపరేషన్ యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతోంది. పూర్తి యంత్రాలను మోహరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాను. నేను స్థానిక పరిపాలనతో సంప్రదిస్తున్నాను. మొత్తం రెస్క్యూ ఆపరేషన్‌పై అప్డేట్లు అందుకుంటున్నాను" అని ముఖ్యమంత్రి తెలిపారు.అయితే ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. "హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పుర్‌లో కొండచరియలు విరిగిపడిన బస్సు ప్రమాదంలో అనేక మంది



మరణించిన వార్త చాలా విషాదకరం. బాధితుల కుటుంబాలకు నా సంతాపం తెలియజేస్తున్నాను. ప్రియమైన వారిని కోల్పోయాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ముర్ము సోషల్ మీడియాలో తెలిపారు.

"బిలాస్‌పుర్‌లో జరిగిన ప్రమాదం కారణంగా ప్రాణనష్టం సంభవించడం బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలతో నా ఆలోచనలు ఉన్నాయి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మరణించిన ప్రతి ఒక్కరి కుటుంబసభ్యులకు నుంచి రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నాం. గాయపడిన వారికి రూ. 50,000 అందించనున్నాం" అని మోదీ తెలిపారు. ఈ నేపథ్యంలో పీఎంవో కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

# బరితెగించిన లష్కరే తోయిబా - ఏకంగా ప్రధాని మోదీకి బెదిరింపులు!

లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) డిప్యూటీ చీఫ్, పహల్గాం ఉగ్రదాడుల సూత్రధారి సైఫుల్లా కసూరి బరితెగించాడు. ఏకంగా భారత ప్రధాని నరేంద్ర మోదీపై బహిరంగ బెదిరింపులకు దిగాడు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌ను 'ఫీల్డ్ మార్షల్'గా పేర్కొంటూ, భారత్‌పై మళ్లీ పహల్గాం తరహా దాడి చేసి, మోదీకి గుణపాఠం నేర్పించాలని కారుకూతలు కూశాడు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

"మన సుప్రీం లీడర్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌ను 2025 మే 10న చేసినట్లుగా ప్రధాని మోదీకి గుణపాఠం నేర్పించాలని నేను అభ్యర్థిస్తున్నాను. ఎందుకంటే భారత్ జల ఉగ్రవాదం చేస్తోంది. దిల్లీ ఉద్దేశపూర్వకంగా పాక్ నియంత్రించలేని విధంగా నీటిని విడుదల చేస్తోంది. అందువల్లే పాక్‌ను వరదలు ముంచెత్తున్నాయి. దీనికి భారత్‌పై ప్రతీకారం తీర్చుకుంటాం."

- సైఫుల్లా కసూరి, లష్కరే తోయిబా డిప్యూటీ చీఫ్

సెప్టెంబర్ 26న పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సింధు జలాల ఒప్పందం అంశాన్ని ఐక్యరాజ్య సమితిలో లేవనెత్తారు. భారత్ నిబంధనలకు విరుద్ధంగా సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసిందని ఆరోపించారు. ఇది జరిగిన కొద్ది రోజుల్లోనే లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ నేతృత్వంలో పనిచేసే కసూరి ఇదే తరహా ఆరోపణలతో, భారత ప్రధానిపై బెదిరింపులకు దిగడం గమనార్హం. ఇది పాక్‌లో రాజకీయ నాయకులు, ఉగ్రవాదులు భారత్‌కు వ్యతిరేకంగా ఏ విధంగా సమన్వయంతో పనిచేస్తున్నారో బట్టబయలు చేసింది.

పాక్ ఉగ్రవాదం సంగతేంటి?

పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంతర్జాతీయ వేదికలపై భారత్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. కానీ తమ దేశం



పెంచిపోషిస్తున్న ఉగ్రవాదాన్ని ఆపడానికి గురించి ఎక్కడా ప్రస్తావించడం లేదు. ముఖ్యంగా పహల్గాం ఉగ్రదాడి తరువాత, ఆ దేశం టెర్రరిజం నిర్మూలన గురించి ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, ఉగ్రవాదులను బహిరంగంగా ప్రోత్సహిస్తూ వచ్చింది. దీనితో భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది.

దీనితో భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా సింధూ జలాల ఒప్పందాన్ని ఉల్లఘించిందని ఆరోపించింది. ఆ దేశ ప్రధాని ఏకంగా ఐరాసలో తన గోడును వెల్లబుచ్చాడు. అంతేకాదు కశ్మీర్ విషయంలో తన అసలు రంగును బయటపెట్టాడు. "నేను కశ్మీర్ ప్రజలకు అండగా నిలుస్తా. పాకిస్థాన్ వారికి అండగా నిలుస్తుంది. త్వరలోనే కశ్మీర్‌లో భారత్ దౌర్జన్యం ఆగిపోతుందని నేను హామీ ఇస్తున్నాను" అని షెహబాజ్ ఉడత బెదిరింపులకు దిగారు.

పహల్గాంలో నరమేధం

ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు చొరబడి హిందూ పురుషులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించారు. దీనితో భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. అంతేకాదు భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్, పీఓకేల్లోని ఉగ్రస్థావరాలను, ఉగ్రవాదులను మట్టుబెట్టింది. దీనితో పాక్ నేరుగా భారత్‌పై దాడులకు తెగబడింది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA
RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST :